





## ఇద్దరు మావోయిస్టులు ముగ్గురు సానుభూతిపరులతో సహ ఐదుగురు అరెస్ట్

:సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు మరో ముగ్గురు సానుభూతిపరులను టాస్క్ ఫోర్స్ మరియు హనుమకొండ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్ట్ చేసారు. అరెస్ట్ చేసిన మావోయిస్టుల నుండి పోలీసులు 50 జిలిటెన్ స్టిక్స్, 50 డిటనేటర్లు, 74వేల రూపాయల నగదు, విప్లవ సాహిత్యం , ఒక బోలెరో కారు, సెల్ ఫోన్లు, అధార్ మరియు ఎన్నికల గుర్తింపు కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో**

1. మడకం ఉంగి అలియాస్ కమల, (దండకారుణ్య సౌత్ సబ్ జోన్ డాక్టర్స్ టీం కమాండర్) తండ్రి పేరు జోగయ్య, వయస్సు 30, ముంతమడుగు గ్రామం, పామెడు తాలుకా, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం.

2. అసం సోహెన్ (మావోయిస్టు పార్టీ దళ సభ్యుడు, నేషనల్ ఏరియా), తండ్రి పేరు సమ్మయ్య, వయస్సు 35, కండ్లపర్తి గ్రామం, భూపాల్ పట్నం తాలూకా, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం .

3. మీచ అనిత ( క్రాంతికారి ఆదివాసి మహిళ సంఘ్ అధ్యక్షురాలు, మవోయిస్టు పార్టీ అనుబంధ సంస్థ),తండ్రి పేరు మర, వయస్సు 21,కండ్లపర్తి గ్రామం, భూపాలపట్నం తాలూకా, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం.

4.గొడ్డి గోపాల్, (ఆర్.పి.సి అధ్యక్షుడు), తండ్రి పేరు బుచ్చయ్య, వరదల్లి గ్రామం, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం.

5. కందగుర్ల సత్యం ,తండ్రి పేరు పోచయ్య, నల్లంపల్లి, భూపాల్ పట్నం తాలూకా, బీపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం.

ఈ అరెస్టుకు సంబందించి సెంట్రల్ జోన్ డిసిపి అశోక్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ విశ్వసనీయ సమచారం మేరకు నగరంలో మావోయిస్టుల కదలికలు వున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసు అధికారుల ఉత్తర్వుల మేరకు నిన్నటి రోజు సాయంత్రం సమయంలో ములుగు రోడ్డు ప్రాంతంలో ఆజర హస్పటల్ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న బోలేరో వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా కారులో ప్రేలుడు పదార్థాలతో కూడిన బా తో పాటు మావోయిస్టు పార్టీకి సంబంధించిన సాహిత్యాన్ని గుర్తించిన పోలీసులు తక్షణమే కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు మరియు డ్రైవర్ తో సహ మరో ముగ్గురు వ్యక్తులను పోలీసులు విచారించగా పట్టుబడిన వ్యక్తులు నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు, సానుభూతిపరులుగా పోలీసులు గుర్తించడం జరిగింది.

పట్టుబడిన మావోయిస్టుల్లో ఒకరైన మహిళా మాయిస్టు మడకం ఉంగి అలియాస్ కమల, (దండకారుణ్య సౌత్ జోన్ కమిటీ సభ్యురాలు) గత కొద్ది రోజులుగా ఆనారోగ్యం బాధపడుతుండంతో మెరుగైన చికిత్స అందించడం కోసం మావోయిస్టు పార్టీ నాయకత్వం సూచనల మేరకు పట్టుబడిన మిగితా మరో మావోయిస్టు మరియు ముగ్గురు సానుభూతిపరులు ఉంగితో కల్సి ములుగు జిల్లా మీదుగా హనుమకొండకు చేరుకున్నారు.వీరు ఉంగికి హనుమకొండలోని ప్రముఖ హస్పటల్ నందు చికిత్స అందించే సమయంలో మావోయిస్టు పార్టీ నాయకత్వం సూచనల మేరకు పట్టుబడిన మావోయిస్టుల్లో ఒకరైన అసం సోహన్ (మావోయిస్టు పార్టీ దళ సభ్యుడు), హనుమకొండ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి నుండి రెండు బాక్సుల ప్రేలుడు పదార్థాలను కొనుగోలు చేసాడు. మహిళా మావోయిస్టు ఉంగికి చికిత్స పూర్తయిన అనంతరం మావోయిస్టు సభ్యులు ఛత్తీస్ ఘడ్ కు తిరిగి వెళ్ళే సమయంలో ఈ ఇద్దరు మావోయిస్టులతో పాటు ముగ్గురు సానుభూతిపరులు నిన్నటి రోజు సాయంత్రం పోలీసులకు పట్టుబడ్డారు.

మడకం ఉంగి అలియాస్ కమల, (దండకారుణ్య సౌత్ సబ్ జోన్ డాక్టర్స్ టీం కమాండర్) ప్రస్థానం: వ్యవసాయ కుటుంబ నేపథ్యం కలిగిన మహిళా మవోయిస్టు ఉంగి ఆలియాస్ కమల ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో చదువు అభ్యసించలేదు. ఉంగి పదిహేను సంవత్సరాల వయస్సులో తన గ్రామానికి సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసి విప్లవ సాహిత్యాలు ప్రసంగాలు, పాటలకు ఆకర్షితులరాలైన ఉంగి ఆలియాస్ కమల మావోయిస్టు పార్టీ అనుబంధ సంస్థ బాలల సంఘంలో చేరి మావోయిస్టులకు సానుభూతిపరులిగా పనిచేస్తూనే తమ గ్రామానికి వచ్చే మావోయిస్టు సభ్యులకు నిత్యవసర సరుకులతో పార్టీ అవసరమైన వస్తువులను అందజేస్తూ 2007 వరకు బాలల సంఘంలో పనిచేసింది. 2011 సంవత్సరంలో ముసాకి చంద్రు నాయకత్వంలో మిలిపియా సభ్యులరాలిగా పనిచేసి, అదే సంవత్సరం పామెడు ఎల్.జీ.ఎస్ కమాండర్ బొద్దే కిషన్ అధ్వర్యంలో ఎన్డీయస్ సభ్యురాలిగా పనిచేసింది. అనంతరం 9వ ప్లాటూన్ లో చురుకు పనిచేస్తున్న ఉంగి అలియాస్ కమలను మావోయిస్టు పార్టీ నాయకత్వం పామేడ్ ఏరియా డాక్టర్స్ టీం సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2012 సంవత్సరంలో సౌత్ సబ్ జోనల్ బ్యూరో టీం ఇంచార్జ్ గా నియమించబడిన ఉంగి పదిహేను రోజుల పాటు డాక్టర్స్ కోర్సులో ప్రత్యేక శిక్షణ పొందింది. పార్టీ అదేశాల మేరకు ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించబడిన ఉంగి పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగే ఎదురుకాల్పుల్లో గాయపడిన మావోయిస్టులకు చికిత్స అందించేది. ఉంగి ఆలియాస్ కమల పాల్పడిన నేరాలు: | 2017 సంవత్సరం ఏప్రిల్ నెలలో ఉంగి ఆలియాస్ కమలతో పాటు మావోయిస్టు పార్టీకి చెందిన ఆగ్రనాయకులతో కల్సి చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని బుర్కా పాల్ ఆటవీ ప్రాంతంలో పోలీసులపై చేసిన దాడి చేసి 25మంది పోలీసులను హత్య చేసిన సంఘటన నిందితురాలు. - 2018 సంవత్సరంలో మినప అటవీ ప్రాంతంలో

జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు పోలీసులను హత్యచేసి మరో ఆరుగురు పోలీసులను తీవ్రంగా గాయపర్చిన సంఘటన. | 2020 సంవత్సరం మార్చి నెలలో చింతగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని మినప అడవి ప్రాంతంలో కసల్లపాడు గ్రామ శివారు ప్రాంతంలో పోలీసులపై దాడి చేసిన సంఘటనలో 17 మంది పోలీసులు మావోయిస్టుల చేతుల్లో మృత్యువాత పడ్డారు. ఈ సంఘటనలో ఉంది ఆలియాస్ కమల నిందితురాలు. - 2021 సంవత్సరంలో ఉంది ఆలియాస్ కమల బెటాలియన్ కమాండర్ హెడ్మా మరియు సాగర్ నాయకత్వంలో గుట్టపరివార ప్రాంతంలో ఆడవిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బీజపూర్ పోలీసులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ సంఘటనలో 24 మావోయిస్టుల చేతుల్లో హత్యగా వించబడ్డారు.

అదే విధంగా మరో మావోయిస్టు అసం సోహెన్ (మావోయిస్టు పార్టీ దళ సభ్యుడు, నేషనల్ ఏరియా) ఎనిమిదోవ తరగతి చదువుచున్న సమయంలో తన గ్రామానికి వచ్చే మావోయిస్టులు చేసే ప్రసంగాలు, పాటలకు అకర్షితుడై కోద్దిరోజులు మావోయిస్టు పార్టీకి సానిభూతిపరుడిగా పనిచేసాడు. 2019 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ కార్యదర్శి నేషనల్ పార్క్ ఏరియా సెక్రటరీ దిలీప్ వింజ అధ్వర్యంలో మావోయిస్టు పార్టీ సభ్యుడిగా నియమించబడ్డాడు. అసం సోహెన్ మావోయిస్టు సభ్యుడిగా బీడీ ఆకుల కాంట్రాక్టర్లు, ఇతర సంపన్న వ్యక్తుల నుండి పార్టీ ఫండ్ పేరుతో డబ్బు వసూళ్ళకు పాల్పడి, పార్టీకి అవసరమయిన నిత్యవసర వస్తువులు, ఇతర వస్తువులను కొనుగోలు చేసి పార్టీకి అందజేసేయడంతో పాటు, మావోయిస్టు పార్టీకి అవసరమయినప్రేలుడు పదార్థాలను వరంగల్ మరియు కరీంనగర్ ప్రాంతాలను రహస్యంగా కోనుగోలు చేసి మావోయిస్టు పార్టీకి అందజేసేవాడు.

**మావోయిస్టులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన**

టాస్క్ ఫోర్స్ డిసిపి వైభవ్ గైక్వాడ్, ఏసిపి జితేందర్ రెడ్డి, హనుమకొండ ఏసిపి కిరణ్ కుమార్ టాస్క్ ఫోర్స్, హనుమకొండ ఇనన్స్ స్పెక్టర్లు సురేష్ కుమార్, శ్రీనివాజీ, టాస్క్ ఫోర్స్ , హనుమకొండ ఎస్.ఐలు లవణ్ కుమార్,నిసార్ పాషా, రాజు, ఉమ,టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్లు శ్యాంసుందర్, సోమలింగం, మాధవరెడ్డి, అశోక్,స్వర్ణలత, కానిస్టేబుళ్ళు నవీన్, శృజన్, శ్రవణ్ కుమార్, నాగరాజు, రాజు, సురేష్, శ్యాం సుందర్, శ్రీధర్, శ్రీనులను సెంట్రల్ డిసిపి అభినందించారు.